# నల్లగొండ గులాబీ అడ్డా అని నిరూపిద్దాం

- డబ్బు సంచులతో ఓట్లు కొనేందుకు వచ్చే కోమటిరెడ్డికి బుద్ధి చెబుదాం
- చేరికల సందర్భంగా ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి



తిప్పర్తి మండలం అల్లిగూడెం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాములుకు గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, పక్కన మాజీ జడ్పీటీసీ సైదులుగౌడ్

నల్లగొండ, నవంబర్ 11 : నల్లగొండ గడ్డ గులాబీ పార్టీకి అడ్డా అని మరోసారి తేల్చి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ఈ ఎన్నికల్లోనూ చుక్కలు చూపించాలని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో తిప్పర్తి మండలం అల్లిగూడెం నుంచి తిప్పర్తి మాజీ జడ్పీటీసీ తండు సైదులుగౌడ్ ఆధ్వర్యంలో, 29వ వార్డు నుంచి కాంగ్రెస్ యువనేత ప్రణీత్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో పెద్దఎత్తున చేరగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నల్లగొండలో రెండోసారి గులాబీ జండా ఎగరవేసి బీఆర్‌ఎస్ సత్తా ఏంటో చూపించాల్సిన అవసరం వచ్చిందన్నారు. కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే పేదోడి కడుపు నింపడం కాదు, స్కామ్‌ల పేరుతో వారి కడుపులు కొడతారని పేర్కొన్నారు. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవి చేపట్టి ఐటీ హబ్, మెడికల్ కళాశాల, బత్తాయి మార్కెట్ తెస్తానని మోసం చేశాడన్నారు. మాయమాటలు చెబుతున్న కోమటిరెడ్డిని ఐదేండ్ల క్రితం నల్లగొండ ప్రజలు ఓడించి తరిమితే భువనగిరికి పారిపోయి మళ్లీ డబ్బు సంచులతో వస్తున్నాడని విమర్శించారు. డబ్బు సంచులతో ఓట్లు కొని గెలిచేందుకు ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపించారు. పేదవాడి కడుపు నింపేందుకు సీఎం కేసీఆర్ ఆలోచనలు చేసి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన కేసీఆర్ మరోసారి సీఎం కావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో తానేదారుపల్లి మాజీ సర్పంచ్ పెద్ది నాగయ్య, బీఆర్‌ఎస్ నేతలు కొండూరు రమేశ్, దొనకొండ రవికుమార్, నకిరేకంటి సైదులు, గోలి శ్రవణ్ కుమార్, గాదరి లక్ష్మయ్య పాల్గొన్నారు.

నల్లగొండ సిటీ : కనగల్ మండలం చర్లగౌరారానికి చెందిన 100 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ కరీం పాషా, స్థానిక సర్పంచ్ చింతల యాదగిరిగౌడ్, మాజీ ఎంపీటీసీ బోయపల్లి జానయ్య, పార్టీ మండల ఉపాధ్యక్షుడు చెరుకుపల్లి రవి పాల్గొన్నారు.

# అన్ని రంగాల అభివృద్ధే లక్ష్యం



దేవరకొండలో ఒకటోవార్డుకు చెందిన వారికి గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

- దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్
- కాంగ్రెస్, బీజేపీ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరికలు

దేవరకొండ, నవబంర్ 11 : సీఎం కేసీఆర్‌తోనే సబ్బండ వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతాయని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని 1వ వార్డులో కాంగ్రెస్, బీజేపీకి చెందిన 100 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యమని తెలిపారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను చూసి మరోసారి తనను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు వడ్త రమేశ్‌నాయక్, హన్మంత్‌వెంకటేశ్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు టీవీఎన్‌రెడ్డి, నాయకులు నీల రవికుమార్, రమావత్ రమేశ్, మహ్మద్ రైస్, లింగయ్య పాల్గొన్నారు.

నేరేడుగొమ్ము(చందంపేట) : బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ విజయంతో మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని దేవరకొండ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మండలంలోని కొత్తపల్లికి చెందిన 10 కుటుంబాలు వడ్త్య రమేశ్‌నాయక్, నాయిని సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే బీఆర్‌ఎస్‌ను మరోసారి గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు లోకసాని తిరుపతయ్య, కేతావత్ పూల్‌సింగ్‌నాయక్, మాజీ సర్పంచ్ శంకర్‌నాయక్, హనుమానాయక్ పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : బీఎస్పీ మండలాధ్యక్షుడు ధర్మాపురం శ్రీనివాస్ మంత్రి కేటీఆర్ సమక్షంలో శనివారం హైదరాబాద్‌లో బీఆర్‌ఎస్‌లో చేరారు.

దేవరకొండ రూరల్ : మండలంలోని బండతండా, కర్నాటిపల్లి నుంచి సుమారు 200మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు కిషన్‌నాయక్, శివరాం, లచ్చా, లక్షణ్‌నాయక్, సేవానాయక్, శంకర్, శ్రీను, సందీప్, రాము, కల్యాణ్ పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ పాలనలోనే సబ్బండ వర్గాల సంక్షేమం

- నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- వివిధ పార్టీలకు చెందిన పలువురు బీఆర్‌ఎస్‌లో చేరిక



రామన్నపేట : గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట, నవంబర్ 11 : సీఎం కేసీఆర్ పాలనలోనే సబ్బండ వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని నకిరేకల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శనివారం మండల కేంద్రానికి చెందిన ఎరుకుల సంఘం నాయకులు, కొమ్మాయిగూడెంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు శనివారం నార్కట్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని కోరారు. పార్టీలో చేరినవారిలో సింగిల్‌విండో మాజీ డైరెక్టర్లు బుడ్డ నర్సింహ, యాదయ్య, మల్లేశం, మన్నెం అశోక్‌రెడ్డి, ఎర్ర కిరణ్, శ్యామల గణేశ్, ఏలూరి మత్స్యగిరి, బెల్లి నాగరాజు, యాదయ్య, కోనేటి నర్సింహ, దేవసరి యాదయ్య ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు పోతరాజు సాయికుమార్, బందెల రాములు, ముక్కాముల దుర్గయ్య, సాల్వేరు అశోక్, దండుగుల సమ్మయ్య, లవణం ఉపేందర్, కొమ్మాయిగూడెం గ్రామశాఖ అధ్యక్షుడు బుర్ర శ్రీశైలం, గురజాల రాంరెడ్డి, బాలగోని గణేశ్, మోటె రవీందర్, రేపాక లింగస్వామి, అంబాల అశోక్, చింటు, మహేశ్ పాల్గొన్నారు.

చిట్యాల : చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డుకు చెందిన జమాండ్ల నర్సిరెడ్డి, బాణావత్ రాజు, మహల్దార్ శ్రీకాంత్ తదితరులు జమాండ్ల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# బీఆర్‌ఎస్‌తోనే నియోజకవర్గ అభివృద్ధి

- నాగార్జునసాగర్ ఎమ్మెల్యే భగత్‌కుమార్
- 30 కుటుంబాలు బీఆర్‌ఎస్‌లో చేరిక



నాయనివానికుంటతండా యువకులకు గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్

హాలియా, నవంబర్ 11 : బీఆర్‌ఎస్‌తో నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. శనివారం పెద్దవూర మండలం నాయనివానికుంటతండా, నిడమనూరు మండలం పార్వతీపురానికి చెందిన 30 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి హాలియాలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. మరింత అభివృద్ధి జరుగాలంటే మరోసారి బీఆర్‌ఎస్ కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు. జానారెడ్డిని ఏడుసార్లు గెలిపిస్తే నియోజకవర్గానికి ఆయన చేసిందేమీ లేదని పేర్కొన్నారు. ఇప్పుడు ఆయన కుమారుడు తనను గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని మాయమాటలు చెబుతున్నాడని, ఆయన మాటలు నమ్మితే మోసపోతామని అన్నారు. అభివృద్ధి చేసే బీఆర్‌ఎస్‌ను మరోసారి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎన్ని కుట్రలు చేసినా గెలుపు బీఆర్‌ఎస్‌దే అన్నారు. కార్యక్రమంలో పార్వతీపురం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జంగిలి శివరాం, కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వంక బ్రహ్మయ్య, శ్రీను, జంగిలి గోవింద్, రామాంజి, చినలింగయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ రామలింగయ్య పాల్గొన్నారు.




